విద్యుత్ ప్రవాహం - అయస్కాంత ఫలితాలు

1. విద్యుత్ ప్రవాహాన్ని ఉపయోగించి తయారు చేసే అయాస్కాంతాలు?

జ. కృత్రిమ అయస్కాంతాలు

2. అయస్కాంతత్వానికి, విద్యుత్‌ప్రవాహానికి మధ్య సంబంధాన్ని తెలిపిందెవరు?

జ. ఆయర్‌స్టర్ (1820)

3. అయాస్కాంత సూచీ సమీపంలోని తీగ ద్వారా విద్యుత్ ప్రవహిస్తే సూచీ ఏ దిశలో అపవర్తనం చెందుతుందో తెలియజేసే నిబంధన?

జ. ఆంపియర్ స్విమ్మింగ్/ఈత నిబంధన

4. విద్యుత్ ప్రవహించే తీగలో విద్యుత్ ప్రవాహ దిశ వెంట ఆంపియర్ ఈత నిబంధనం ప్రకారం మనిషి ఈదుతూ ఎడమ చేయి చాచినపుడు ఏ దిశలో ఉంటుందో ఆ దిశలో అయస్కాంత సూచీ అపవర్తనం?

జ. ఉత్తర ధృవం వైపు

5. విద్యుత్ ప్రవహించే తీగ అయస్కాంతం వలె ప్రవర్తించి ఏమి ఏర్పరుస్తుంది?

జ. అయస్కాంత క్షేత్రం

6. విద్యుత్ ప్రవహించే తీగ చుట్టూ అయస్కాంత క్షేత్రం ఏర్పడుతుందని కనుగొన్న శాస్త్రవేత్త?

జ. ఆయర్‌స్టర్

7. విద్యుత్ ప్రవహిస్తున్న తీగ చుట్టూ అయస్కాంత బలరేఖల దిశను తెలిపే నిబంధన?

జ. ఆంపియర్ కుడి చేతి నిబంధన

8. విద్యుత్ ప్రవహిస్తున్న తీగను కుడిచేత్తో పట్టుకొంటే బొటనవేలు దేన్ని సూచిస్తుంది?

జ. విద్యుత్ ప్రవాహ దిశను

9. విద్యుత్ ప్రవహిస్తున్న తీగను కుడిచేత్తో పట్టుకొంటే నాలుగు వేళ్లు దేన్ని సూచిస్తాయి?

జ. అయస్కాంత బలరేఖల దిశను

10. విద్యుత్ బంధకం స్థూపాకార గొట్టానికి పొడవైన సర్పిలాకార తీగ చుట్టిన పరికరం?

జ. సాలినాయిడ్

11. సాలినాయిడ్‌లో అయస్కాంత బలరేఖలు పోయే దిశ?

జ. ఉత్తర ధృవంగా మారిన కొననుంచి వెలువడి దక్షిణ ధృవంగా మారిన కొనలోకి ప్రవేశిస్తాయి

12. సాలినాయిడ్‌లో విద్యుత్ ప్రవహిస్తే?

జ. దండయస్కాంతంగా పనిచేస్తుంది

13. గాల్వానాస్కోపు ఉపయోగం?

జ. విద్యుత్ వలయంలో విద్యుత్ ప్రవాహాన్ని తెల్పుతుంది.

14. విద్యుత్‌ప్రవాహం అయాస్కాంత ఫలితాలపై ఆధారపడి పనిచేసే పరికరాలు?

జ. విద్యుత్ గంట, టెలిగ్రాఫ్, టెలిఫోన్, ఎలక్ట్రిక్ మోటార్

15. టెలిగ్రాఫ్‌లు ఎక్కువ సామర్థ్యంతో పనిచేయాలంటే ఉపయోగించాల్సింది?

జ. మోర్స్‌కోడ్

16. టెలిగ్రాఫ్‌లో రుణ ధృవాన్ని దేనికి కలుపుతారు?

జ. భూమికి

17. దూరప్రాంతాలకు గుర్తుల ద్వారా వార్తలను పంపే సాధనం?

జ. టెలిగ్రాఫ్

18. అయస్కాంత బలరేఖలు విద్యుత్ ప్రవహిస్తున్న తీగ చుట్టూ ఎలా అమరి ఉంటాయి?

జ. ఏక కేంద్ర వృత్తాకార వలయాల లాగా

19. విద్యుదయస్కాంత సూత్రం మోర్స్ సంకేతం మీద ఆధారపడి పనిచేసే పరికరం?

జ. టెలిగ్రాఫ్

20. అన్ని వాహకాల్లో ప్రవహించే విద్యుత్ వల్ల ఏర్పడే అయస్కాంత క్షేత్ర దిశను తెలుసుకోవడానికి ఉపయోగపడేవి?

జ. ఆంపియర్ స్విమ్మింగ్ నిబంధన, ఆంపియర్ కుడిచేయి నిబంధన, మాక్స్‌వెల్ కార్క్‌స్క్రూ నిబంధన

21. ఓ విద్యుత్ ప్రవహిస్తున్న వాహకంపై బాహ్య అయస్కాంత క్షేత్ర ప్రభావం ఎలా ఉంటుంది?

జ. వాహకం ఆ బలానికి లోనవుతుంది

22. అయాస్కాంత క్షేత్రంలో ఉంచిన విద్యుత్ ప్రవహిస్తున్న ఓ వాహకం చేసే ఆపవర్తన దిశను ఏ నిబంధన ద్వారా తెలుసుకోవచ్చు?

జ. ప్లెమ్మింగ్ ఎడమ చేయి నిబంధన

23. బాహ్య అయస్కాంత క్షేత్రంలో ఉన్న విద్యుత్ ప్రవహిస్తున్న వాహకంపై పనిచేస్తున్న బలం?

జ. $F = ilB$

24. విద్యుత్ మోటార్ పనిచేయడంలో ఇమిడి ఉన్న నిబంధన?

జ. ఫ్లెమ్మింగ్ ఎడమ చేయి నిబంధన

25. విద్యుదయస్కాంత ప్రేరణ ద్వారా యాంత్రిక శక్తిని విద్యుత్ శక్తిగా మార్చేది?

జ. డైనమో